01ATP12F_01ATP12F.qxd 12-06-2024 PM 11:42 Page 1


అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 13 జూన్ 2024 పేజీలు : 04




రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్, సవితమ్మ

# చంద్రబాబు మంత్రి వర్గంలో శ్రీ సత్యసాయి జిల్లాకు అగ్రతాంబూలం

**- రెండు మంత్రిపదవులు కేటాయింపు**
**- అనంతపురం జిల్లా నుంచి పయ్యావుల కేశవ్‌కు అవకాశం**
**- తెలుగు తమ్ముళ్లలో ఆనందోత్సవాలు**

**అనంతపురం, జూన్ 12 ప్రభాతవార్త బ్యూరో**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో తెలుగుదేశం కూటమి 14 అసెంబ్లీ స్థానాలకుగాను 14 అసెంబ్లీ స్థానాలు ఈ ఎన్నికల్లో విజయకేతనం టిడిపి కూటమి అభ్యర్థులు ఎగురవేయడంతో మంత్రి వర్గంలో అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు క్యాబినెట్‌లో శ్రీ సత్యసాయి జిల్లా నుంచి ఇద్దరికి, అనంతపురం జిల్లా నుంచి ఒక్కరికీ అవకాశం ఇవ్వడం విశేషం. దేశ ప్రధాని నరేంద్రమోదీ, దేశ హోంశాఖ మంత్రి అమిత్‌షా, మాజీ దేశ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు లాంటి అతిరథ మహారాజుల సమక్షంలో రాష్ట్ర గవర్నర్ చేతులు మీదుగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, ఇతర మంత్రులు కూడా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. కన్నుల పండువగా జరిగిన ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఉరవకొండ ఎమ్మెల్యేగా గెలుపొందిన పయ్యావుల కేశవ్‌కు మంత్రివర్గంలో స్థానం కల్పించారు. శ్రీ సత్యసాయి జిలాలో ధర్మవరం ఎమ్మెల్యేగా బిజెపి తరుపున గెలుపొందిన సత్యకుమార్‌కు, పెనుకొండ నుంచి టిడిపి ఎమ్మెల్యేగా గెలుపొందిన సవితమ్మకు రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు క ల్పించారు. సత్యసాయి జిల్లాలో మాజీ మంత్రి పరిటాల, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షునిగా పని చేసిన మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు లాంటి ముఖ్యులు ఉన్న నేపథ్యంలో పెనుకొండ ఎమ్మెల్యే సవితకు మంత్రి వర్గంలో చోటు కల్పించడం విశేషంగా చెప్పవచ్చు. కురుబ సామాజికవర్గానికి చెందిన సవితమ్మ, యాదవ సామాజిక వర్గానికి చెందిన సత్యకుమార్‌లకు మంత్రి వర్గంలో చోటు కల్పించడం ద్వారా శ్రీ సత్యసాయి జిల్లాలో బిసిలకు ప్రాధాన్యత ఇచ్చినట్లైంది. పెనుకొండ ఎమ్మెల్యే సవితమ్మ వైసీపీ హయాంలో తనదైన శైలిలో ఒకవైపు ఆందోళనలు చేస్తూ మరోవైపు సేవా కార్యక్రమాలు కూడా కొనసాగించింది. మాజీ మంత్రి ఎస్.రామచంద్రారెడ్డి కుమార్తె సవితమ్మ గత పదేళ్ల కాలంలో తనదైన శైలిలో ఆందోళనలు చేసినప్పుడు వైసీపీ ప్రభుత్వం కేసులు పెట్టి ఇబ్బందులకు కూడా గురి చేసింది. అయినప్పటికీ తన పోరాటాలను ఆపలేదు. 2024 ఎన్నికల్లో పెనుకొండ టికెట్ కోసం టిడిపి సీనియర్ నాయకులు బి.కె.పార్థసారధి సవితమ్మ పోటీ పడగా సవితమ్మకు అసెంబ్లీ టికెట్ ఇచ్చి, బికె.పార్థసారధికి హిందూపురం ఎంపిటి టికెట్ ఇచ్చారు. ఎన్నికల్లో గెలిచి ఒక్కసారైనా మంత్రి కావాలని బికె.పార్థసారధి ఆశిస్తూ ఉండేవారు. అయితే పెనుకొండ అసెంబ్లీ టికెట్ సవితమ్మకు రావడం, ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవడం, మంత్రి వర్గంలో తొలిసారి చోటు దక్కడంతో పెనుకొండ ప్రాంత టిడిపి వర్గీయుల్లో ఆనందోత్సాహాలు వ్యక్తం అవుతున్నాయి.






**సత్యకుమార్‌కు ప్రాధాన్యత ఇచ్చిన బిజెపి అధిష్టాన వర్గం :**

రాష్ట్రంలో బిజెపి తరుపున పలువురు ఎమ్మెల్యేలు ఎన్నికల్లో విజయం సాధించినప్పటికీ ధర్మవరం స్థానం నుంచి బిజెపి తరుపున గెలుపొందిన బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్‌కు మంత్రి పదవి ఇవ్వడం విశేషం. రాష్ట్ర మంత్రి వర్గంలో బిజెపి తరుపున సృజనాచౌదరికి, సత్యకుమార్‌కు అవకాశం వస్తుందని ప్రచారం జరిగినప్పటికీ సత్యకుమార్‌వైపే బిజెపి అధిష్టాన వర్గం మొగ్గడం గమనించ దగ్గ విషయం. మంగళవారం రాత్రి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా విజయవాడకు చేరుకునే వరకు ఎవరి పేరు ప్రతిపాదిస్తారన్నది టెన్షన్ నెలకొంది. బిజెపి అధిష్టాన వర్గం మిగతా 4లో...






# నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తా..

**- మంత్రి సత్యకుమార్ యాదవ్ - మంత్రి పదవి దక్కడంతో బిసి వర్గాల్లో ఆనందం**



మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సత్యకుమార్



సంబరాలు చేసుకుంటున్న బిజెపి నేతలు

**ధర్మవరం రూరల్, జూన్ 12 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ధర్మవరం నియోజకవర్గం 1955లో ఏర్పడిన తరువాత ఇద్దరు మాత్రమే బిసి కులానికి చెందిన వ్యక్తులు నియోజకవర్గానికి శాసనసభ్యులుగా ఎంపికయ్యారు. 1955లో రామాచారి, 1967లో వెంకటేష్ ఆ తర్వాత అగ్రవర్ణాలకు చెందిన వారే శాసనసభ్యులుగా గెలుపొందారు. 2024లో తెలుగుదేశం పార్టీ పొత్తులో భాగంగా తెదేపా జనసేన, బిజెపి ఎన్డిఏ కూటమి అభ్యర్థిగా సత్యకుమార్ బిసి వర్గానికి చెందిన వ్యక్తిని బిజెపి ప్రకటించింది. ఈ క్రమంలోనే నియోజకవర్గ ప్రజలకు, పార్టీలకు అతీతంగా సత్యకుమార్ యాదవ్ 40 రోజుల్లోనే నియోజకవర్గ ప్రజలను తన వాక్చాతుర్యంతో ఆయన ఆకట్టుకున్నారన్నారు. అంతేకాక ఎన్డిఏ కూటమిలో భాగంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిఏసి సభ్యులు చిలకం మధుసూధన్‌రెడ్డి ఆయనకి మద్దతు పలికి కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలందరూ కలిసి సత్యకుమార్ యాదవ్‌ను శాసనసభ్యులుగా గెలుపుకు దోహదపడ్డారు. ధర్మవరం నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరవేశారు. సత్యకుమార్ యాదవ్ బిజెపి ఎమ్మెల్యే జెండా ఎగురవేయడం కాక చంద్రబాబు సారధ్యంలో రాష్ట్ర క్యాబినెట్ మంత్రి వర్గంలో ఆయన స్థానం సంపాదించారు. ప్రధాని మోదీ అమిత్‌షా సమక్షంలో బుధవారం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ధర్మవరం నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇంత వరకు అరకొర అభివృద్ధికి నోటచుకుందని నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో పట్టణాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తారని ప్రగాఢ విశ్వాసంతో నియోజకవర్గ ప్రజలు నమ్మారు.

**ధర్మవరం ప్రజలకు రుణడి ఉంటా : సత్యకుమార్**

బిజెపిలో కష్టపడి పని చేసే సామాన్య కర్యకర్తలకు ఎప్పుడూ గుర్తింపు లభిస్తుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన తొలిసారి మంత్రిగా అవకాశ: కల్పించిన ప్రధాని మోదీ, అమిత్‌షా, జెపి నడ్డా, సీఎం చంద్రబాబుకి ధన్యవాదాలు తెలియజేశారు. నాపై నమ్మకం ఉంచి పార్టీ నాయకత్వానికి, నన్ను ఆదరించిన ధర్మవరం పట్టణ ప్రజలకు రుణపడి ఉంటా, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.

**పట్టణంలో అంబరాన్నంటిన సంబరాలు :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారాన్ని ఎల్ఈడి స్క్రీన్ ద్వారా పట్టణ ప్రజలు వీక్షించేందుకు కాలేజ్ గ్రౌండ్‌లో సదుపాయం కల్పించారు. ప్రమాణ స్వీకార సమయంలో అక్కడ చేరుకున్న కార్యకర్తలకు పట్టణ ప్రజలకు బిర్యానీ సదుపాయం కల్పించారు. పట్టణ డీజేలు కూడళ్లలో బాణా సంచాలు పేలుస్తూ, కేకులు కోసి పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గోపాల్‌రెడ్డి, గుండా పుల్లయ్య, చట్ట లక్ష్మినారాయణ, పోతులయ్య, శంకర, చంద్రశేఖర్ తదితర నాయకులు, కార్యకర్తలు అధిక స్థాయిలో పాల్గొన్నారు.



ప్రమాణస్వీకారం చేస్తున్న సవిత

# సవిత అనే నేను..

**- మంత్రిగా ప్రమాణ స్వీకారం**
**- పెనుకొండలో మిన్నంటిన సంబరాలు**
**- కష్టాలను ఎదురొడ్డి..అంచెలంచెలగా ఎదిగి**

**పెనుకొండ జూన్12 ప్రభాతవార్త**

కష్టాలను ఎదురొడ్డి..పోరాటపటిమ చూపి..పెనుకొండ నియోజకవర్గ ప్రజలకు నేనునున్నాంటూ వారి కష్టా సుఖాల్లో పాలు పంచుకుని..పేదలకు కడుపు నిండా అన్నం పెట్టే అన్నపూర్ణ..అధికార పార్టీ వేధింపులను దీటుగా ఎదుర్కొని, సొంతపార్టీలో ఓ వర్గం ఎత్తులను చిత్తు చేసి అఖండ మెజార్టీతో విజయం సాధించి పెనుకొండ కోటపై తిరిగి తెలుగుదేశం జెండా ఎగుర వేసిన సవిత మంత్రి అయ్యారు.

పెనుకొండ ఎమ్మెల్యేగా విజయం సాధించిన సవిత ఊహించని విధంగా మంత్రి వర్గంలో స్థానం పొందారు. చంద్రబాబుతో పాటు సవిత బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. తెలుగుదేశం పార్టీలో పెనుకొండ నుంచి సవిత మంత్రి కావడం మూడో వ్యక్తి. తన తండ్రి ఎస్.రామచంద్రారెడ్డి ఎన్టీఆర్ మంత్రి వర్గంలో 14 శాఖాలకు మంత్రిగా పని చేసి రికార్డు నెలకొల్పారు. అనంతరం పరిటాల రవీంద్ర కార్మిక శాఖ మంత్రిగా పని చేశారు. అనంతరం ఎవరు కూడా పెనుకొండ నుంచి మంత్రులు కాలేదు. పరిటాల రవీంద్ర అనంతరం పెనుకొండ నియోజకవ్గం నుంచి సవిత మంత్రి కావడం విశేషం. తన తండ్రి వారసత్వాన్ని పునికిపుచ్చుకున్న సవిత రాజకీయల్లో చురుగ్గా ఉన్నారు. 2009లో ప్రజారాజ్యం పార్టీలో టికెట్టు ఆశించి భంగపడ్డారు.అనంతరం మారిన రాజకీయ పరిణాలో నేపథ్యంలో తిరిగి తెలుగుదేశం పార్టీలో చేసి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డారు. 2014లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన తర్వాత సవిత రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా విధులు నిర్వహించారు. కొంత కాలనికే వైకాపా అధికారం చేపట్టడంతో తన పదవికి రాజీనామ చేశారు.

**కష్టాలను ఎదురొడ్డి..అంచెలంచెలుగా ఎదిగి..**

వైకాపా అధికారం చేపట్టిన తర్వాత సవితకు కష్టాలు ప్రారంభమైయ్యాయి. తన కంకరఫ్యాక్టరీపై మైనింగు అధికారులతో దాడులు చేయించి కోట్లలో జరిమానాలు విధించారు. తప్పుడు కేసులు నమోదు చేసి ఆమెను జైలు పంపెందుకు కుట్రలు పన్నారు. దీంతో మూడు నెలల పాటు అజ్ఞాతంలో ఉండి బెయిలు తీసుకుని బయటకు వచ్చారు. తన రాజకీయ చతురతను ప్రారంభించారు. నిత్యం ప్రజలకు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటూ నేనున్నాను అంటూ భరోసా కల్పించింది. కరోనా సమయంలో లక్షలాది మందికి మాస్కులు, శానిటైజర్లు అందించారు. ప్రభుత్వాస్పత్రుల్లో వారం వారం వైద్య పరీక్షలకు వచ్చే గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. అదే విధంగా అనాథలకు, ఎయిడ్స్ బాధితులకు నెలనెల న్యూట్రీషన్ ఫుడ్ అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసి రూ.5 లకే పేదలకు కడుపు నిండా అన్నం పెట్టారు.ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మనస్సులో చోటు సాధించారు.

**మిన్నంటిన సంబరాలు....**

మంత్రి వర్గంలో చోటు ఖాయమైందని తెల్లవారు జామున 2 గంటలకు సమాచారం అందడంతో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు రోడ్లుపైకి వచ్చి బాణాసంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని చోట్లు సంబరాలు చేసుకున్నారు. పెనుకొండ పట్టణంలో ప్రతి వీదిలోనూ టపాసులు కాల్చి వేడుకలు చేసుకున్నారు. పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం అభిమాని పెడపల్లి బాబయ్య భారీ గజమాల వేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. మాజీ మండల పార్టీ కన్వీనర్ శ్రీరాములు ఆద్వర్యంలో నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకంచేశారు. మాజీ కోఆప్షన్ సభ్యులు జప్రుల్లాఖాన్ భారీ కేకు ఏర్పాటు చేశారు. మాజీ జెడ్పీటీసీ నారాయణస్వామి తదితరులు కేకు కట్ చేసిఒకరికొకరు తినిపించుకున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో పట్టణంలో ఏర్పాటు చేసి భారీ స్కిన్లు వద్ద మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రమాణ స్వీకారం వీక్షించారు. సవిత ప్రమాణం చేయగానే పెద్ద ఎత్తున ఈలలలు వేసి, టపాసులు కాల్చారు. తమ అభిమానా నాయకురాలు అఖండ మెజార్టీతో విజయం సాధించి మంత్రి పదవి సాధించడంతో ప్రతి ఒక్కరూ ఆనందంతో వేడుకలు జరుపుకున్నారు.

**అన్న క్యాంటిన్ తిరిగి ప్రారంభం....**

సవిత ఆధ్వర్యంలో ఏడాదిగా పేదలకు కడుపు నిండా అన్న పెట్టుతున్న అన్న క్యాంటిన్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో మూసివేశారు. తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు కావడంతో బుధవారం నుంచి తిరిగి పట్టణంలో అన్న క్యాంటిన్ ప్రారంభించారు. సవిత మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఉచితంగా అన్నదానం చేశారు.



అన్న క్యాంటిన్‌లో ఉచిత అన్నదానం చేస్తున్న దృశ్యం

# ఘనంగా టిడిపి సంబరాలు



ఎన్‌టిఆర్ సర్కిల్‌లో వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



కేక్ కట్ చేస్తున్న ఎన్‌డిఎ నాయకులు

**హిందూపురం, జూన్ 12 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాల్గవసారి నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా హిందూపురంలో బుధవారం పెద్దఎత్తున పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. పట్టణంలోని ప్రధాన సర్కిళ్లలో పలుచోట్ల ఎల్ఇడి స్క్రీన్‌లను ఏర్పాటు చేసి చంద్రబాబు ప్రమాణస్వీకారం కార్యక్రమాన్ని ప్రజలు వీక్షించేలా చేశారు. స్థానిక నాలుగు సింహాల ఎన్‌టిఆర్ సర్కిల్‌లో జై బాలయ్య జై చంద్రబాబు నినాదాలతో కార్యకర్తలు హోరెత్తించారు. ఎమ్మెల్యే రాజకీయ కార్యదర్శి శ్రీనివాసరావు, మున్సిపల్‌మాజీచైర్మన్ అనిల్‌కుమార్, పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి పామిశెట్టి చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు డిఇ రమేష్, పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ చంద్రమోహన్‌యాదవ్, నాగరాజు, మంగేష్, బేవనహళ్లి ఆనంద్, మాజీ వైస్‌చైర్మన్ జెపికె రాము, శివశంకర్, వెంకటేష్‌రెడ్డి, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

**ప్రభుత్వాసుపత్రిలో అన్నదానం :**

స్థానిక నాల్గవ రోడ్డు టిడిపి నాయకులు కలీం, బాష ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రి ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీచైర్మన్ అనిల్‌కుమార్ హాజరై అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

**జనసేన ఆధ్వర్యంలో కేక్ కటింగ్ :**

కొత్త మున్సిపల్ మార్కెట్ భవనంలో జనసేన జిల్లా అధికారప్రతినిధి నిమ్మకాయల రాము ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఎంగా చంద్రబాబు, మంత్రిగా పవన్‌కళ్యాణ్ ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా ఏపి ఇక అభివృద్ధిబాటలో పయనిస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు జెఇ వెంకటస్వామి, చంద్రమోహన్‌యాదవ్, నర్సోజి, బిజెపి పట్టణాధ్యక్షులు కరణం నాగేష్ పాల్గొన్నారు.



రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

# పయ్యావుల కేశవ్ అనే నేను..

**- రాష్ట్ర మంత్రిగా ప్రయాణ స్వీకారం చేసిన పయ్యావుల కేశవ్**
**- 35 సంవత్సరాల తరువాత ఉరవకొండ ఎమ్మెల్యేకు మంత్రి పదవి**

**ఉరవకొండ, జూన్ 12 ప్రభాతవార్త**

ఉరవకొండ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పయ్యావుల కేశవ్ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో మంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం విజయవాడలోని కేసరపల్లి ఐటీ పార్కువద్ద అంగరంగ వైభవంగా జరిగిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేం ద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తదితరుల సమక్షంలో పయ్యావుల కేశవ్ చేత రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ 21,704 ఓట్ల అఖండ మెజార్టీతో విజయం సాధించిన విషయం తెలిసిందే. ఉరవకొండ నియోజకవర్గం నుండి 7 సార్లు పోటీచేసి 5 సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన పయ్యావుల కేశవ్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన మంత్రివర్గంలోకి తీసుకున్నారు.

35 సంవత్సరాల తరువాత ఉరవకొండ ఎమ్మెల్యేకు మంత్రి పదవి దక్కడంతో నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సంబరాల్లో మునిగిపోయారు. పయ్యావుల కేశవ్ మంత్రిగా ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించాలని వందల సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవాడకు తరలివెళ్లగా మిగిలినవారు టీవీల్లో వీక్షించి బాణాసంచా పేల్చారు.

# అనంతలో ఆ ముగ్గురికి వరించిన అదృష్టం

**అనంతపురం, జూన్ 12 ప్రభాతవార్త బ్యూరో**

ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి మంత్రివర్గంలో ముగ్గురికి అవకాశం లభించింది. పయ్యావుల కేశవ్ (ఉరవకొండ), సత్యకుమార్ (ధర్మవరం), సవితమ్మ(పెనుకొండ)లు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయడంతో వారి ఆశలు ఫలించినట్లు అయ్యాయి..

వివరాలు 4లో...

02ATP12_02ATP12.qxd 12-06-2024 PM 11:30 Page 1



## చంద్రమోహన్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున అన్నదానం



ఆహారం వడ్డిస్తున్న చంద్రమోహన్

**హిందూపురం టౌన్, జూన్ 12 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ హిందూపురం పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ చంద్రమోహన్‌యాదవ్ నేతృత్వంలో బుధవారం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేసిన సందర్బంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో దాదాపు వెయ్యి మందికిపైగా అన్న సంతర్పణ చేయడం విశేషం. నాయకులు కేవలం రాజకీయాలే కాకుండా సేవా కార్యక్రమాలు కూడా చేయడం ప్రశంసనీయమని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కిష్టప్ప, మున్సిపల్‌మాజీచైర్మన్ అనిల్‌కుమార్, టిడిపి పట్టణాధ్యక్షులు రమేష్, నాయకులు ఎస్.మంగేష్, మోద శివ, తదితరులు పాల్గొన్నారు.



వేడుకల్లో మంచాల మారుతి, తదితరులు

**ముద్దిరెడ్డిపల్లిలో :** పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లి నంది సర్కిల్‌లో జరిగిన వేడుకల్లో శ్రీఆంజనేయస్వామి ఆలయం వద్ద వందలాది కొబ్బరికాయలు కొట్టి టిడిపి నాయకులు మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి పామిశెట్టి శేఖర్, నాయకులు మంచాల మారుతి, ఎసి నాగరాజు, నారాయణరెడ్డి, నరసింహులు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక త్యాగరాజునగర్‌లో టిడిపి ఇన్‌చార్జ్ అశోక్‌కుమార్ నేతృత్వంలో శివాలయంలో 101 కొబ్బరికాయలు కొట్టారు. తదుపరి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకార మహోత్సవంలో టిడిపి తమ్ముళ్లు



ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న అగళి టిడిపి నేతల దృశ్యం

**అగళి, జూన్ 12 ప్రభాతవార్త**

4వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కార్యక్రమంలో అగళి మండలానికి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మడకశిర టిడిపి ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి సైతం ప్రమాణ స్వీకారోత్సవంలో తెలుగుతమ్ముళ్లు కలిశారు. ఆ దూరం ఎంతైనా తమ అభిమాన నేత ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.

## గుడిబండలో తెదేపా నాయకుల సంబరాలు

**గుడిబండ, జూన్ 12 ప్రభాతవార్త**



సంబరాలు చేసుకుంటున్న గుడిబండ తెలుగుదేశం పార్టీ నాయకులు

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం సందర్బంగా గుడిబండ మండలంలో తెలుగుదేశ ంపార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ క్రమంలో మండల కేంద్రంలో లాయర్ శివకుమార్ ఆధ్వర్యంలోస్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేశారు. అలాగే ఫళారం గ్రామంలో నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లాయర్ శివకుమార్, సాబు, రుద్రముని, నాగ, రాము, మరిసిద్దప్ప, విరూపాక్షప్ప, బోడ, అనుమప్ప, నాగరాజు తదితర తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేలంలో రూ.3,53,600 ఆదాయం

**అమరాపురం, జూన్ 12 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో



వేలంపాట నిర్వహిస్తున్న దృశ్యం

బుధవారం వేలం పాట నిర్వహించగా 3,53,600 రూపాయల ఆదాయం గ్రామ పంచాయతీకి సమకూరినట్లు ఇఒఆర్‌డి నాగమని, గ్రామ కార్యదర్శి భాస్కర్ తెలిపారు. బస్టాండ్‌కు సంబంధించి వేలంలో డి.నాగరాజు 1.78 లక్షల రూపాయలు, జంతువధశాలకు సంబంధించి మంజునాథ్ అనే వ్యక్తి 35,100 రూపాయలకు, వారపుసంతకు సంబంధించి జోగేంద్ర అనే వ్యక్తి 1,40,500 రూపాయలకు వేలం దక్కించుకున్నట్లు అధికారులు తెలిపారు.

## మందలపల్లిలో వ్యక్తి ఆత్మహత్య

**గుడిబండ, జూన్ 12 ప్రభాతవార్త**



ఆత్మహత్య చేసుకున్న హనుమంతరాయప్ప

గుడిబండ మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో హనుమంతరాయప్ప (43) అనే వ్యక్తి చింత చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మందలపల్లి గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్త హనుమంతరాయప్ప ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్‌ఆర్‌సిపి ఓటమిని జీర్ణించుకోలేక ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు గుడిబండ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈసందర్బంగా హెడ్ కానిస్టేబుల్ వెంకటేషులు, రఫిక్ మహ్మద్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతునికి ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## అంబరాన్నంటిన సంబరాలు

**- టపాసులు పేలుస్తూ స్వీట్లు పంచుతూ సంబరాలు చేసుకున్న టిడిపి తమ్ముళ్లు**
**- ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించిన తెలుగు తమ్ముళ్లు**



ప్రమాణ స్వీకారానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన పట్టణ వాసులు

**మడకశిర టౌన్, జూన్ 12 ప్రభాతవార్త**

పట్టణంలో తెలుగుదేశం పార్టీ కూటమి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అరుణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ రంగస్వామి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎల్‌ఈడి స్క్రీన్ టివిలలో మహిళలు, నాయకులు, కార్యకర్తలు ప్రజలు తిలకించారు. మరోసారి రామరాజ్యం రాబోతోందని చంద్రబాబునాయుడు సారథ్యంలో నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధిలో పరుగులు తీస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ సంబరాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం అనంతపురం బస్టాండ్ ఆవరణం, వాల్మీకి సర్కిల్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్‌ఈడి స్క్రీన్ టీవీలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారాన్ని ప్రత్యక్షంగా నాయకులు కార్యకర్తలు మహిళలు పట్టణ ప్రజలు వీక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కావడం వల్ల ఆంధ్రప్రదేశ్ రాక్షస పాలనకు చరమగీతం పాడినట్టేనని భవిష్యత్తులో రాష్ట్రానికి ఒక రాజధాని నిర్మాణంతోపాటు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణ జలాలు వెనుకబడిన మడకశిర లాంటి ప్రాంతానికి సైతం కృష్ణ జలాలు తీసుకువస్తారని సంతోషం వ్యక్తం చేస్తూ తెలుగు తమ్ముళ్లు మహిళలు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం 20 కెజిల కేకులు కట్ చేసి కార్యకర్తలకు మహిళలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషన్ రంగస్వామి, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాధమ్మరాజు, కౌన్సిలర్ నరసింహరాజు, సీనియర్ నాయకులు అక్కంపల్లి బాబు, ఓ బులేష్, మాధురాజు, రామాంజినేయులు, హనుమంతు, అశ్వర్థనారాయణ, బాత్సలప్ప, చిక్కన్న, గోపాల్, సోంకుమార్, వెంకట్‌రాజు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు, మెప్మా సిబ్బంది రిసోర్స్ పర్సన్‌లు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం చేసిన మాజీ సర్పంచు కుటుంబసభ్యులు



అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మాజీ సర్పంచు కుటుంబసభ్యులు

**లేపాక్షి, జూన్ 12 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు నాల్గవసారి ప్రమాణస్వీకారం చేసిన సందర్బంగా లేపాక్షి బస్టాండ్ ఆవరణలో మాజీ సర్పంచు అంజినప్ప కుటుంబసభ్యులు జయరామప్ప, ఆదినారాయణలతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన చంద్రబాబునాయుడుకు మండల టిడిపి నాయకులు అభినందనలు తెలియచేస్తూ బస్టాండ్ ఆవరణలో వున్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. అదేవిధంగా టపాసులు పేల్చి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధిబాటలో పయనించడమే కాకుండా ప్రత్యేకంగా సంక్షేమానికి కూడా పెద్దపీట వేస్తారని హంద్రీనీవా ద్వారా ప్రతి చెరువుకు నీరు అందించే బాధ్యత తీసుకుంటారన్నారు. హిందూపురంలో బాలకృష్ణ మూడవ సారి ఎమ్మెల్యేగా గెలవడం పుర ప్రజలకు నందమూరి కుటుంబంపై వున్న అభిమానమేనని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిటి ఆంజనేయులు, వెచ్చం రవీంద్రనాథ్, డైరీ శ్రీరాములు, చిన్న ఓబన్న, జనసేన కన్వీనర్ బాలాజీ, ఎన్‌బికె మూర్తి, అనిల్, ధనుంజయరెడ్డి, బాలు, బావన్న, సత్తి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లవర్ డెకరేషన్ సెంటర్‌ను ప్రారంభం



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న నాయకులు

**అమరాపురం, జూన్ 12 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురంలో వైకాపా నాయకుడు పి.ఆర్ నరసింహమూర్తి నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీబాలాజీ ఫ్లవర్ డెకరేషన్ సెంటర్‌ను బుధవారం రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి వాగేష్, జెడ్‌పిటిసి స్వారక్క, ఎంపిపి ఈరన్నలు ప్రారంభించారు. ఈ సందర్బంగా ఫ్లవర్ డెకరేషన్‌తో పాటు సప్లయర్స్ సెంటర్‌ను కూడా హేమావతి రోడ్డులోని ఆదిత్య లాడ్జ్ కింద ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ప్రత్యేక పూజల్లో నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మద్దనకుంట హనుమంతరాయ, జయరాం, ఆలుదపల్లి సర్పంచు ఈరన్న, వైకాపా సీనియర్ నాయకులు శివరం మంజునాథ్, తిప్పేస్వామి, శివానంద, వీరేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మిఠాయిలు పంపిణీ



మిఠాయిలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**అమరాపురం, జూన్ 12 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురంలో మడకశిర ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన సందర్బంగా బుధవారం మిఠాయిలు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రిగా నాల్గవసారి చంద్రబాబునాయుడు బాధ్యతలు స్వీకరించడంతో ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేయడంతో పాటు ప్రతి ఆర్యవైశ్య కుటుంబానికి మిఠాయిలు పంచిపెట్టినట్లు ఆర్యవైశ్యులు రమేష్, కీర్తికృష్ణ, కిషోర్, ఆదినారాయణ, నవీన్, గిరి, కృష్ణమూర్తిలు తెలిపారు.

## రైతులు కంది విత్తనాలు తీసుకోండి

**అగళి, జూన్ 12 ప్రభాతవార్త**

అగళి మండలంలోని ఆర్‌బికె కేంద్రాల ద్వారా రైతులకు కంది విత్తనాలను పంపిణీ చేయనున్నట్లు ఏఓ శేఖర్‌నాయక్ తెలిపారు. అగళి మండలానికి 32 క్వింటాళ్ల కంది విత్తనాలు స్టాక్ ఉన్నట్లు తెలిపారు. నాలుగు కేజీల బస్తాను సబ్సిడి పోను 392 రూపాయలకు విత్తనాలను పంపిణీ చేయనున్నట్లు ఏఓ శేఖర్‌నాయక్ తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయు సందర్బంగా తెలుగు తమ్ముళ్ల సంబరాలు



ఎన్టీఆర్ విగ్రహం వద్ద భారీ కేక్ కట్ చేస్తున్న దృశ్యం.

**కొత్తచెరువు జూన్ 12 ప్రభాతవార్త**

గన్నవరం సమీపంలోని కెసరపల్లి ఐటి పార్క్‌లో బుధవారం నాలుగవసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణస్వీకార మహోత్సవం సందర్బంగా కొత్తచెరువు పండుగ వాతావరణంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డిన ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెదేపా జనసేన,బిజెపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. ముందుగా స్వర్గీయ నందమూరితారక రామారావు విగ్రహాన్ని వివిధ రకాల పుష్పలతో ప్రత్యేకంగా అలంకరించి ఘన నివాళులర్పించారు. అనంతరం పాలాభిషేకం నిర్వహించి కొబ్బరికాయలు కొట్టారు.పెద్ద ఎత్తున తెదేపా నాయకులు పాల్గొని చంద్రబాబుతో సహా 24 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారోత్సవాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన ఎల్‌ఈడి స్క్రీన్ ద్వారా వీక్షించారు.ఈ సందర్బంగా పెద్ద ఎత్తున బాణాసంచా పేలుస్తూ భారీ ఎత్తున ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వాణిశ్రీనివాస్,మాజీ సర్పంచ్ శివప్రసాద్ చౌదరి,కాంట్రాక్టర్ లక్ష్మినారాయణ,బండ్లపల్లి రాజు శీను చౌదరీ, జడ్పిటీసి లక్ష్మినారాయణ,డిపో భాస్కర్,మద్దపాటి రవి,ఐస్ వెంకటేష్, మాధవి, లీడర్లు,తెదేపా జనసేన,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన టిడిపి శ్రేణుల సంబరాలు



ప్రమాణస్వీకారాన్ని స్క్రీన్‌పై తిలకిస్తున్న టిడిపి నాయకులు,అభిమానులు

**పుట్టపర్తి రూరల్ జూన్ 12 ప్రభాతవార్త**

రాష్ట్రముఖ్యమంత్రిగా చంద్రబాబుతో పాటు నూతనంగా ఎన్నికైన మంత్రులు ప్రమాణస్వీకారం చేసిన సందర్బంగా పట్టణంలో టిడిపి శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటాయి.బుధవారం ఉదయం గ్రామదేవతైన సత్యమ్మ అలయానికి ఊరేగింపుగా పొట్టెల్లను తీసుకోని మొక్కులను తీర్చుకున్నారు. హనుమాన్ సర్కిల్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ తెరపై ప్రమాణస్వీకారం ను ప్రత్యేక్షప్రసారం చేయడంతో వందలాది మంది ఈ సన్నివేశాన్ని తిలకించారు. నాలుగవసారీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు చేపట్టినప్పుడు టిడిపి అభిమానులు పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి,ఈలలు,కేకల తో పాటు యువత అల్లావు తొక్కుతూ ఉత్సాహంతో సంబరాలు జరుపుకున్నారు.అనంతరం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నినాదాలు చేశారు.వందమీటర్ల పొవదునా బాణాసంచా కాల్చి తమ అనందం వ్యక్తం చేశారు.డప్పులు కొడుతుండగా యువత నృత్యాలు చేశారు.నియోజకవర్గంలో పుట్టపర్తి మండలాల్లో గ్రామాల్లో గొర్రెలను,పొట్టేలను బలి చేసి నూతన మంత్రివర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఐదేళ్ల రాక్షస పాలన అంతమైందని పలువరు సంతోషం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో టిడిపి మాజీమున్సిపల్ చైర్మెన్లు పిసి గంగన్న,బెస్తచలపతి, కడియాల రామ్మోహన్,మాజి ఎంపిపి శ్రీరామిరెడ్డి,ఉరువాకిలి సురేష్‌నాయుడు, కొనంకి చంద్రశేఖర్ నాయుడు,గుట్లపల్లి గంగాధర్,చింతా దామోదర్, బిజెపి, జనసేన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

## రాష్ట్ర అభివృద్ధి ఎన్డీఏ కూటమితోనే సాధ్యం



బాణాసంచా కాలుస్తూ అనందం వ్యక్తం చేస్తున్న బిజెపి నాయకులు

**పుట్టపర్తి రూరల్ జూన్ 12 ప్రభాతవార్త**

ఆంధ్రరాష్ట్రం అభివృద్ధి ఉమ్మడి ఎన్డీఏ కూటమితోనే సాధ్యమని పుట్టపర్తి బిజెపి నాయకులు పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నారా చంద్రబాబు నాయుడుతో పాటు రాష్ట్ర క్యాబినెట్ మంత్రులుగా ప్రమా ణ స్వీకారం చేసిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లా డుతూ ఆంధ్రరాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఉమ్మడి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు.అన్ని వర్గాల ప్రజలను రంజింపజేసే విధంగా నూతన నాయకులు ప్రజా పరిపాలన చేయాలని సూచించారు.ఈ సందర్బంగా బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు హరికృష్ణ,కత్తిరాజారెడ్డి,జ్యోతిప్రసాద్,సురేంద్రబాబు, బాలగంగాధర్,సోకే రామాంజినేయులు,నారాయణ,సతిష్‌నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## నీట్ ఫలితాలపై సమగ్ర విచారణ చేపట్టాలి

**ధర్మవరం రూరల్, జూన్ 12 ప్రభాతవార్త**

2024 నీట్ పరీక్ష ఫలితాల నిర్వహణపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి అనేక అనుమానాలు వ్యమవుతున్నాయని, పరీక్ష నిర్వహణ తీరుపై సమగ్ర విచారణ నిర్వహించి, విద్యార్థులందరికీ న్యాయం చేయానలి ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఇడపబత్తిని ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేట్ కళాశాల విద్యార్థులతో సంతకాల సేకరణ చేపట్టడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. 2024 నీట్ పరీక్షల నిర్వహణ బాధ్యత చేపట్టిన ఎన్టిటిఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) వ్యవహరించిన తీరుపై దేశ వ్యాప్తంగా అనేక అనుమానాలు, అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని కోరారు. ఈ సమావేశంలో ఎన్‌ఎస్‌యుఐ నాయకులు గణేష్, ఆదర్శ్‌కుమార్, మహేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## 14న బూదగవి గ్రామంలో ఆలయ భూముల కౌలుకు వేలాలు

**ఉరవకొండ, జూన్ 12 ప్రభాతవార్త**

ఈనెల 14వ శుక్రవారం ఉదయం 11 గంటలకు ఉరవకొండ మండలం బూదగవి గ్రామంలోని ఆంజనేయస్వామి దేవస్థానం ఆవరణంలో ఆలయానికి చెందిన 49.79 ఎకరాల భూమిని బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని ఉరవకొండ సమూహ ఆలయాల కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య బుధవారం తెలిపారు. సర్వే నంబర్ 104లోని 7.95 ఎకరాలు, సర్వే నంబర్ 55లోని 19.45 ఎకరాలు, సర్వే నంబర్ 58బిలోని 10.16 ఎకరాలు, సర్వే నంబర్ 277లోని 6.89 ఎకరాలు, సర్వే నంబర్ 13లోని సుబ్రమణ్లేశ్వరస్వామి ఆలయానికి చెందిన 5.39 ఎకరాలను వేలం వేయడం జరుగుతందన్నారు. వేలం దక్కించుకున్న వారికి 10-06-24 నుండి 31-03-27 వరకు హక్కు కల్పించడం జరుగుతుందన్నారు. వేలంలో పాల్గొనదలచినవారు 1,000 రూపాయలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. పాట ముగిసిన వెంటనే హెచ్చు పాటదారు పాడిన పాల మొత్తంను చెల్లించి రసీదు పొందాల్సి ఉంటుందని పూర్తి మొత్తం చెల్లించకపోతే కట్టిన డిపాజిట్‌ను అపరాధ రుసుము కింద జమ చేసుకొని సదరు భూమిని మళ్లీ వెంటనే వేలం వేస్తామని ఈఓ అంగదాల క్రిష్ణయ్య వివరించారు.

## మాంసం దుకాణాలను తనిఖీ చేసిన కమీషనర్

**గుత్తి, జూన్ 12 ప్రభాతవార్త**



షాపులను కమీషనర్ తనిఖీ చేస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని చికెన్, మాంసం దుకాణాలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లను బుధవారం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా పరిశుభ్రత పాటించని 5 దుకాణాలకు నోటీసులు జారీ చేసి మూసి వేయించారు. ప్రజారోగ్యం దృష్ట్యా పరిశుభ్రత పాటించని పక్షంలో దుకాణాలు సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ రంగయ్య, టిపిడిఒ అప్పుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## 101 టెంకాయలు కొట్టిన టిడిపి నాయకులు



ఆలయంలో పూజలు చేస్తున్న దృశ్యం

**గుత్తి, జూన్ 12 ప్రభాతవార్త**

కేంద్రంతో పాటు రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి అధికారం చేపట్టడంతో పాటు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం దృష్ట్యా టిడిపి నాయకులు పత్తికొండ రోడ్డులో వున్న శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు గావించారు. 25వవార్డు టిడిపి నాయకులు కొనకొండ్ల సూరి ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు ఆలయంలో 101 టెంకాలు కొట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యోగాలకు గేట్స్ విద్యార్థుల ఎంపిక



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

**గుత్తి, జూన్ 12 ప్రభాతవార్త**

గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నిర్వహించిన క్యాంపస్ మేళాలో ఉద్యోగాలకు కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. బెంగుళూరుకు చెందిన ఇంటెలిపాట్ సంస్థ నిర్వహించిన మేళాలో విద్యార్థులు రోహిణి, కేతన్, శిరిన్‌లు ఎంపికయ్యారు. వీరికి ఏడాదికి 9 లక్షల రూపాయల చొప్పున వేతనం చెల్లిస్తారు. ఎంపికైన వారిని కళాశాల ఎండి రఘునాథరెడ్డి, కరస్పాండెంట్ వికె పద్మావతి, డైరెక్టర్ శ్రీవాణి, ప్రిన్సిపాల్ డాక్టర్ సురయ, ప్లేస్‌మెంట్ అధికారి తన్వీర్‌లు అభినందించారు.

## మొక్కలు నాటిని టిడిపి నాయకులు



మొక్కలు నాటుతున్న దృశ్యం

**గుత్తి, జూన్ 12 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో బుధవారం టిడిపి నాయకులు బోరువెల్ నాగరాజు ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. గాంధీచౌక్ వద్ద బాణసంచా పేల్చి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం రోడ్డు డివైడర్లలో వారు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడ్వకేట్ మల్లికార్జున, ఆదినారాయణ, కోనంకి కృష్ణ, రంగస్వామి, గోవిందు, పూలమాబు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్న పట్టాభిషేకానికి తరలివెళ్లిన టిడిపి నేతలు

**కళ్యాణదుర్గం టౌన్, జూన్ 12 ప్రభాతవార్త**



చంద్రన్న పట్టాభిషేకానికి వెళ్లిన టిడిపి నాయకులు, కార్యకర్తలు

చంద్రబాబునాయుడు నాల్గవ సారి ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేయ నున్న సందర్బంగా కళ్యాణ దుర్గం నియోజక వర్గం నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్ర బాబు ఆధ్వ ర్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. విజయవాడలోని ఎం.కనవర్సన్ ఫంక్షన్ హాల్‌తో పాటు పలు రెస్టారెంట్ బుక్ చేసి భోజన వసతులు కల్పించారు. ప్రమాణ స్వీకారోత్సవంకు హాజరయ్యారు.

## చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం లైవ్‌చూస్తున్న అధికారులు



ప్రమాణ స్వీకారం చూస్తున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం జూన్ 12 ప్రభాతవార్త,**

మండల కేంద్రంలోని ఎంపిడీఓ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు ప్రజలు అంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంత్రులు ఎంయల్ఎల ప్రమాణ స్వీకారం కార్యక్రమంను లైవ్‌ద్వారా ఎంపిడీఓ దాసానాయక్,తహశీల్దార్ ఈశ్వరయ్య,యంఈఓలు ఓబుళపతి, క్రిష్ణానాయక్ పలువురు మండల స్థాయి అధికారులు ప్రజలతో కలిసి లైవ్‌లో వీక్షించారు.

## మంత్రి సత్యకుమార్‌కు అభినందనలు

**శెట్టూరు, జూన్ 12 ప్రభాతవార్త**

బిజెపి జాతీయ నాయకులు ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ఎన్డీఏ కూటమిలో భాగంగా రాష్ట్రంలో నేడు నూతన ఏర్పాటు కాబోతున్న నారా చంద్రబాబునాయుడు మంత్రి వర్గంలో ప్రమాణస్వీకారం చేసిన సందర్బంగా కళ్యాణదుర్గం నియోజకవర్గ శెట్టూరు మండల బిజెపి పార్టీ శ్రేణులు సత్యకుమార్ యాదవ్‌కి, శెట్టూరు మండల అధ్యక్షులు వెంకటస్వామి అభినందనలు తెలిపారు.

# అనంతలో బిజెపి నేతల సంబరాలు

అనంతపురం, జూన్ 12 ప్రభాతవార్త బ్యూరో

భారతీయ జనతాపార్టీ జాతీయ కార్యదర్శి ధర్మవరం శాసనసభ్యులు వై. సత్యకుమార్ విజయవాడలో రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంలో అనంతపురం నగరంలో క్లాక్ టవర్ వద్ద బుధవారం భారతీయ జనతాపార్టీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి మిఠాయి తినిపించి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భారతీయ జనతాపార్టీరాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిరణ్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, డాక్టర్ శ్రీధర్, సీనియర్ నాయకులు రామచంద్రయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో గత ఐదు సంవత్స రాలుగా రాక్షస పాలన నడిచింది,

ప్రజలు ఏ క్షణం ఏం జరుగుతుందో అని ఒక భయాందోళనకరంగా గత ఐదు సంవత్సరాలు రాష్ట్రంలో జీవించారని, ఈ రోజు రాష్ట్ర ప్రజలు ఎన్డీఏకు అద్భుతమైనటువంటి మెజార్టీ ఇచ్చి విజయ వాడలో ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థిగా నారా చంద్రబాబునాయుడు ముఖ్య మంత్రి గా ప్రమాణ స్వీకారం, అలాగే భారతీయ జనతాపార్టీ నాయకులు, సాధారణ కార్యకర్త నుంచి అంచెలంచెలుగా ఎదిగి ధర్మవరంలో శాసన సభ్యులుగా గెలి చిన వై.సత్యకుమార్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం ఎంతో ఆనందకరమని భారతీయ జనతా పార్టీలో ఒక సామాన్య కార్యకర్తను ఉన్నత పదవులు ఇచ్చే నాయకత్వం బిజెపి పార్టీకే సాధ్యమని, ఇప్పు డు రాష్ట్ర ప్రజలందరూ కూడా రాబోయే ఐదు సంవత్స రాలు మేమందరం ఎంతో అభివృద్ధి చూస్తామని అందరూ ఎంతో ఆశతో ఉన్నారని, ముఖ్య ంగా ఇంత అద్భుతమైనటువంటి విజయాన్ని ఇచ్చిన ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవిరెడ్డి లక్ష్మిదేవి, వీరాంజినేయులు, నాగరాజు గుప్తా, వీరాంజినేయులు, మల్లేశ్వరి, రూప, సాకే శివశంకర్, ఇలియాజ్, గౌతమ్, నాగరాజు, రాజేష్, ఈశ్వర్, చంద్రశేఖర్, చిరంజీవి, లక్ష్మినారా యణ, అయ్యన్న, రామాంజినే యులు, ఆశా వాది, రవికుమార్, శ్యాం సుందర్, పవన్, బాబా తదితరులు పాల్గొన్నారు.



ఆనందాన్ని వ్యక్తం చేస్తున్న బిజెపి నాయకులు

# అపార్ట్‌మెంట్లలో స్కూల్‌ను నడుపుతున్న భాష్యం స్కూల్‌ను సీజ్ చేయాలి

## - అనుమతులు ఇచ్చిన డిప్యూటీ డీఇఓ శ్రీనివాసరావును సస్పెండ్ చేయాలి

అనంతపురం న్యూటౌన్, జూన్ 12 ప్రభాతవార్త

నగరంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా అపార్ట్‌మెంట్లలో నడు పుతున్న భాష్యం స్కూల్‌ను సీజ్ చేయాలని బుధవారం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భాష్యం పాఠశాల దగ్గర ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లాప్రధాన కార్యదర్శి కుళ్లాయిస్వామి ఎస్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యనుమల నరేష్, ఏఐఎస్‌బి జిల్లా కార్యదర్శి పృథ్వి, వీఎస్ఐవి రాష్ట్ర కార్యదర్శి వినోద్‌కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమ ణయ్య, ఎస్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఓబులేసు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ అనంతపురం నగరంలో అపార్ట్‌మెంట్‌లో విద్య సంస్థలు నడుపుతున్న వాటికి గ్రౌండ్ లేకపోయినా నిబంధనలకు విరుద్దంగా ఉన్న ఇష్టాను సారంగా విద్యా సంస్థలకు అనుమతులు మంజూరు చేస్తున్న డిప్యూటీ డీఈఓ శ్రీనివాసరావును సస్పెండ్ చేయాలని డిమాండ్. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు హనుమంత రాయుడు వంశీ మంజునాథ్ ఉమా మహేష్ హరికృష్ణ, హర్ష శేఖర్, రారాజు, ఆనంద్, నిశాంత్, కార్తిక్, యశ్వంత్‌కు మార్, అభి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

## ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకులాల్లోఅంబేద్కర్ గురుకులాల్లో టీచర్ పోస్టుల భర్తీకి

అనంతపురం న్యూటౌన్, జూన్ 12 ప్రభాతవార్త

అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లోని ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకులాల్లో/అంబేద్కర్ గురుకులాల్లో 2024-25 విద్యా సంవత్సరమునకు ఖాళీగా ఉన్నటువంటి ఉపాధ్యాయ పోస్టులను డెమో ద్వారా తాత్కాలిక ప్రతిపాదికన గెస్ట్/పార్ట్ టైమ్ టీచర్స్‌ను బర్తి చేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకులాల సమన్వయ అధికారి ఎ.మురళీకృష్ణ తెలియజేశారు. కావున ఆసక్తి కలిగిన వారు ఈ నెల 15న కురుగుంట అంబేద్కర్ గురుకులా పాఠశాలలో జరిగే డెమో/వాక్ ఇన్‌కి వారి ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో (డిగ్రీ+పిజి, టెడి, టిఇటి, బిపిఈడి) ఉదయం 10:00 గంట లకు రావలెను అని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల సమన్వయ అధికారి ఏ.మురళీకృష్ణ తెలియజేశారు. బాలికల పాఠశాలలకి మహిళలను బాలుర పాఠశాలలకి బలురని మాత్రమే బర్తి చేయబడును అని తెలియజేశారు.

## ఏపి ఈఏపి సెట్‌ఫలితాల్లో నారాయణ విద్యార్థుల ప్రభంజనం

అనంతపురం న్యూటౌన్, జూన్ 12 ప్రభాతవార్త

నేడు (బుధవారం) ప్రకటించిన ఏపి ఈఏపీ సెట్-2024 ర్యాంకుల ఫలితాల్లో అనంతపురం నారాయణ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థుల తమ ఉత్తమ ర్యాకులను సాధించారు. ప్రతిష్టాత్మక ఇంజినీరింగ్ కళాశాలల్లో చేరడానికి నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షలో జిల్లా శశికిరణ్ 120 మార్కులతో 281 ర్యాంకును సాధించారు. అలాగే కళాశాలకు చెందిన సి.మేఘన 724 ర్యాంకు, కె.అవినాష్ 1194, యశ్విని 1682, వినీల 1736, అజయ్ కృష్ణారెడ్డి 1849 ఉత్తమ ర్యాంకులు సాధించి ప్రతిభను చూపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను బోధన చేసిన సిబ్బందికి అనంతపురం నారాయణ కళాశాల కోర్ డీన్ బి.కె.బద్రీనాథ్, డీన్ శ్రీనివాసరెడ్డి, డిజిఎం. వెంకటరామిరెడ్డి, ప్రిన్సిపాల్ రవిశంకర్‌రెడ్డి, శ్రీదర్ బాబు, ఓబనగౌడ్, హిమబిందు, శిఖామణి, లక్ష్మన్న, జయలక్ష్మి, బలన్న, పుష్పగుచ్చాలు అంజదేసి అభినందనలు తెలిపారు.

## సంబరాలు చేసుకున్న టీడీపీ నాయకులు

అనంతపురం న్యూటౌన్, జూన్ 12 ప్రభాతవార్త

పాత జిల్లా విద్యాశాఖ కార్యాలయం ముంగిట ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రులగా ప్రమాణ స్వీకారం ఉమ్మడి అనంతపురం జిల్లా నాయకులు వై.సత్యకుమార్ పయ్యావుల కేశవ్, కె.సవితమ్మ చేసిన సందర్భంలో కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో ఎన్డిఏ రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ, ఎస్.ఎల్.టిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్లపర్తి శివానందరెడ్డి, డిటిడబ్ల్యూటిఏ రాష్ట్ర అధ్యక్షులు పెద్దన్న, ఏపిపిఎస్ఐఏ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ మాట్లాడుతూ.. ఇది ఉద్యోగ, ఉపాధ్యాయుల విజయమని పేర్కొన్నారు. ఎన్నిఎన్నికైన నూతన ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్య పరిష్కారంలో అగ్రికల్‌గా నిలుస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మెరుగైన పిఆర్సిని ప్రకటించాలని కోరారు.



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

## ఉప ముఖ్యమంత్రిగా పవన్‌కళ్యాణ్ ప్రమాణస్వీకారం చేయడంతో సంబరాలు చేసుకున్న జనసైనికులు .

అనంతపురం రూరల్, జూన్ 12 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్,రాప్తాడు ఎమ్మెల్యేగా పరిటాల సునీత ప్రమాణస్వీకారం చేసిన సందర్భగా అనంత రూరల్ మండలం ఎన్ఎస్‌కుంటలో జనసేన నాయకులు కొడిమి నారాయణ స్వామి, నరేష్,పరమేష్ నాయక్ ఆధ్వర్యంలో జనసైనికులు,టిడిపి నాయకులు టపాసులు పేల్చి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపి ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రమాణస్వీకారం చేయడం రాష్ట్రంలోని జనసైనికులకు ఎంతో సంతోషం వ్యక్తం చేయడంతో పాటు సంబరాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడేగాని పోటీచేసి అన్ని స్థానాలు కైవసం చేసుకున్న పార్టీ లేదని కాని జనసేన పార్టీ రాష్ట్రంలో 21 ఎమ్మెల్యే స్థానాల్లోను అదే విధంగా 2 ఎంపి స్థానాల్లో పోటీచేసి అన్ని స్థానాలను కైవసం చేసుకుని రికార్డు సృష్టించడం జరిగిందన్నారు.2029లో జరిగే ఎన్నికల్లో జనసేన అన్ని స్థానాల్లో పోటీచేసి గెలుపొంది పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావడం ఖచ్చితంగా జరుగుతుందన్నారు.చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లు కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ముం దుకు తీసుకుపోడం జరుగుతుందన్నారు. ఆదే విధంగా కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు, టిడిపి,జనసేన, నాయకులు అనిల్,ప్రతాప్,పివి నాయుడు,గుర్రం రామాంజినేయులు, బి.రామ చంద్రయ్య నాయకులు తదితరుల పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న జనసైనికులు.

## నారా చంద్రబాబునాయుడు సిఎంగా ప్రమాణస్వీకారం చేయడంతో 101 టెంకాయలు కొట్టిన టిడిపి నాయకులు

అనంతపురం రూరల్,జూన్ 12 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, రాప్తాడు ఎమ్మెల్యేగా పరిటాల సునీత ప్రమాణస్వీకారం చేసిన సందర్భగా అనంత రూరల్ మం డలం క్లస్టర్ రాగేమురళి కృష్ణ, అన్నగిరి బాస్కర్ ఆధ్వర్యంలో ఆకుతోటపల్లి గ్రామ టిడిపి నాయకులు ఇటుకల పల్లయ్యస్వా మికి 101 టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పూల నాగరాజు కేక్ కట్ చేసి డిసి బాబు ఆధ్వర్యంలో అమ్మవడి ఆశ్రమంలోని వారికి నిత్య వసర సరు కులు,బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపి సిఎంగా నారా చంద్రబాబునాయుడు కావడంతో కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకుపోడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఎమ్మెల్యేగా పరిటాల సునీత సిఎం సహాయంతో రాప్తాడును అన్ని విధాలుగా ముందుకు తీసుకపోవడం జరుగుతుందన్నారు. ప్రజా సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి,జనసే,బిజెపి నాయకులు తదితరుల పాల్గొన్నారు.



పల్లయ్యస్వామి వద్ద టెంకాయలు కొడుతున్న టిడిపి నాయకులు

## నారా చంద్రబాబునాయుడు సిఎంగా ప్రమాణస్వీకారం చేయడంతో మొక్కలు పంపిణీ చేసిన టిడిపి నాయకులు

అనంతపురం రూరల్, జూన్12ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యేగా పరిటాల సునీత ప్రమాణస్వీకారం చేసిన సందర్భగా అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీ సిండికేట్ నగర్,ఆర్ఎస్ఆర్ కాలనీ, ఈద్గా మైదానం,పరిటాల సునీత రవీంద్ర కాలనీలో గ్రామ టిడిపి నాయకులు కె.ఓబుళపతి ఆధ్వర్య ంలో దాదాపుగా 300 మొక్కలు పంపిణీ ఆదే విధంగా మొక్కలు నాటే కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపి సిఎంగా నారా చంద్రబాబునాయుడు కావడంతో కేంద్ర ప్రభుత్వం సహాయ సహకా రంతో రాష్ట్రాన్నిఅన్ని విధాలుగా అభివృద్ధి బాటలో నడిపించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఎమ్మెల్యేగా పరిటాల సునీత సిఎం సహాయంతో రాప్తాడును అన్ని విధాలుగా ముందుకు తీసుకపోవడం జరుగుతుందన్నారు. ప్రజా సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి,జనసే, నాయకులు అంజి,లింగమయ్య, నరసింహులు,కిట్టా,రాజేష్,రామకృష్ణ,లోకేష్,నాగేంద్ర,సురేష్, లక్ష్మినారాయణ, ఇమ్మామ్,నారాయణ,రాము తదితరుల పాల్గొన్నారు.



మొక్కలు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు.

## పచ్చదనంతో కళకళలాడాలి

అనంతపురం ఓల్డ్‌టౌన్, జూన్ 12 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాల యం పరిసర ప్రాంతాల్లో చెట్లు, మొక్కల పెంపకం చేపట్టాలని, పరిసర ప్రాంతాలన్నీ పచ్చదనంతో కళకళలాడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించా రు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం, జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమీషనర్, డిఆర్ఓ క్యాంపు కార్యాలయాల ఎదురుగా మెయిన్‌రోడ్డు వరకు చేపట్టిన మొక్కల పెంపకాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎంపిక చేసిన వివిధ రకాల మొక్కలను నాటాలని అధికారు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలకసంస్థ కమీషనర్ మేఘస్వ రూప్, హార్టికల్చర్ ఏడి లక్ష్మీప్రసన్న, తహశీల్దార్ శివరామిరెడ్డి పాల్గొన్నారు.



మొక్కల పెంపకాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



ఒకప్పటి అనంతపురం జిల్లా కలెక్టర్‌గా పని చేసిన ఐఏఎస్ అధికారి గౌతమి బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

## క్రిష్టప్ప మృతదేహానికి నివాళులర్పించిన నాయకులు

అనంతపురం రూరల్, జూన్12ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం అక్కంపల్లి పంచాయితీ ఎస్ఆం కాలనీకి చెందిన వైసిపి కార్యకర్త క్రిష్టప్ప ఆనారోగ్యంతో మృతిచెందడంతో క్రిష్టప్ప మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మల్లెల పుష్పావతి లింగమయ్య తెలుసుకుని మృతదేహానికి పూజలమాలు వేసి నివాళు లర్పించి మృతిని కుటుంబ సభ్యు లను పరామర్శించి దహన సంస్కరాలకు మృతిని భార్యకు రూ.5వేలు ఆర్థిక సహాయంను అందజేశారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న వడ్డే లింగమయ్య

# ఆకాశమే హద్దుగా టిడిపి నేతల సంబరాలు

## - చంద్రబాబు ప్రమాణ స్వీకారం నేతల ఆనందోత్సవాలు

## - ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం.. పసుపు రంగులు చల్లుకుంటూ నృత్యాలు

అనంతపురం అర్బన్, జూన్ 12 ప్రభాతవార్త

టిడిపి అధినేత చంద్రబాబు నాల్గవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం సందర్భంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో టిడిపి నేతల సంబరాలు అంరాన్నంటాయి. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనలతో టిడిపి నాయులు నగరంలో పెద్ద ఎత్తున సంబరాఉల చేసుకున్నారు. ఆర్ట్స్ కళాశాల ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆ తర్వాత భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పసుపు రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ హోరెత్తిం చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఐదేళ్లపాటు వైసీపీ నాయకులు రాష్ట్రాన్ని నాశనం చేశారని అన్నారు. అధ్వాన పరిస్థితుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను చంద్రబాబు అయితేనే గాడిన పెట్టగలరని, అందుకే ఆయనకు ప్రజలంతా ఏకపక్షంగా తీర్పునిచ్చారన్నారు. నేటి నుంచి ఆంధ్రప్రదేశ్‌కు మంచి రోజులు వచ్చాయని అన్ని వర్గాల ప్రజ లు సంక్షేమం, అభివృద్ధి ధ్యేయం గా చంద్రన్న పాలన సాగిస్తారని అలా గే అనంతపురం అర్బన్ నియోజకవర్గం దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో అభివృద్ధి బాటలో పయని స్తుందని తెలుగు దేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి తెలు గుదేశం పార్టీ నాయకులు కృష్ణంరాజు, మాజీ నగర అధ్యక్షులు కృష్ణకుమార్, నగర ప్రధాన కార్యదర్శి ముక్తి యార్, మాజీ కార్పోరేటర్ రహ ంతుల్లాబి,తెలుగుదేశం పార్టీ నాయకులు మణికంఠబాబు, చేపల హరి, సంగా పవన్, వేలూరు మారుతి నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సంబరాలు చేసుకుంటున్న టిడిపి నాయకులు

## చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం ప్రత్యక్ష ప్రసారం





ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం



ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకిస్తున్న ప్రజలు

శింగనమల, జూన్ 12 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాల్గవ సారి ప్రమాణ స్వీకారం చేస్తున్న నారా చంద్రబాబునాయుడు ప్రత్యక్ష ప్రసారాన్ని మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట బుధవారం ఎంపిడిఓ బివి రమణ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహి ళలు పెద్ద ఎత్తున హాజరై నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారాన్ని లైవ్‌లో తిలకించారు. ఈ సందర్భంగా వారు హర్షం వ్యక్తం చేశారు. ఆ పార్టీ కార్యకర్తలు బాణాసంచాలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శోభన్‌బాబు, ఎంఈఓ నరసింహరాజు, వెలుగు ఏపిఎం నారాయణస్వామి, ఈఓఆర్డి మురళీకృష్ణ, సూపరింటెండెంట్ సత్యనారాయణ పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయసంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ శ్రీధర్, ఎస్ఐ చంద్రశేఖర్ బద్రత చర్యలు చేపట్టారు. టిడిపి నాయకులు దేగల శ్రీనివాసులు, సి.వెంకటేష్, కాయల ఆదినారాయణ, సలకం చెరువు తిరుపాల్, భయన్న, రామాంజినేయులు, గుర్రప్ప, నరేష్, జడేజా తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొల్లు రవీంద్రను సత్కరించిన అనంత బిసి నేతలు

అనంతపురం కల్చరల్, జూన్ 12 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కొల్లు రవీంద్రను బుధవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో అనంత పురం జిల్లా బిసి నేతలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. అలాగే బెస్త సేవా సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు మేక చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర సమక్షంలో కేక్ కట్ చేశారు.

మంత్రి కేక్ తినిపించి మేక చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాయలసీమ యువజన అధ్యక్షులు జశ్వంత్ వ్యాస్, పలుకూరు శ్రీనివాసులు, కుళ్లాయిబాబు, బాషా, పవన్, కార్తిక్, రాహుల్, పలువురు బిసి నాయకులు పాల్గొన్నారు.



ఎటిపి04 : మంత్రి కొల్లు రవీంద్రను సత్కరిస్తున్న దృశ్యం


**మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జీ గారి కోర్టు : అనంతపురం**

**O.S. 108/2023**

**Between :**

డి.క్రిష్ణమూర్తి మరియు ఇతరులు... **వాదులు**

**VS**

ఎస్.కేశవాచారి మరియు ఇతరులు... **ప్రతివాదులు**

**D2:** తమ్మినేని రమాదేవి, W/o లేట్ టి.గోపాల్ నాయుడు, వ్యాపారం,డోర్ నెంబర్:18-12, రేణుకా గేటెడ్ కమ్యూనిటీ, JNTU రోడ్, రాప్తాడు మం॥, అనంతపురం

పై దావాలోని రెండవ ప్రతివాది కోర్టులో హాజరు నిమిత్తం 02-07-2024వ తేదీ ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. కావున మీరు స్వయంగా కాని లేదా వకీలు ద్వారా కాని హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు హాజరు కాని యెడల దావా మీ పరోక్షముగా తీర్మానించెదరు.

**శ్రీ K.L.N.ప్రసాద్, అడ్వకేట్**

**అనంతపురము. Cell :9440737406**


## చంద్రబాబు మాటలు సమాజ హితమే

అనంతపురం, జూన్ 12 ప్రభాతవార్త బ్యూరో

చంద్రబాబునాయుడు శాసన సభా పక్ష నేతగా ఎన్నుకున్న సందర్భంగా ఆయన మాటలు స్పూర్తిదాయకం, అయితే అవి మాటల వరకే పరిమితం కాకుండా చేతలలో చూపించాలన్నది ప్రజల కోరిక అని వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కెవి.రమణ పేర్కొన్నారు. బుధవారం ఆయన ఒకప్రకటన విడుదల చేస్తూ.. చంద్రబాబు బయటకు ఏది చెబుతారో దానికి విరుద్దంగా చేస్తారని, చరిత్ర చెబుతున్నది. చంద్రబాబు ఈ రాష్ట్రానికి కొత్తేమీ కాదు, నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన వృద్ధ నాయకుడే. దానితోపాటు చాలా సార్లు ప్రతిపక్ష నాయకునిగా పని చేసిన అపార అనుభవం కలగిన వారు. అయితే అతను చెప్పిన మాటలకు కట్టుబడి ఉండడని, అబద్దాలే ఎక్కువ చెబుతాడని, ఎన్నికల వాగ్దానాలను చెత్తబుట్టపాటు చేస్తాడని, ప్రజలు విశ్వసిస్తారన్నారు.

## శివకృష్ణచౌదరికి ఘనసన్మానం

నార్పల రూరల్, జూన్ 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధ వారం శివకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బొందలవాడ శివకృ ష్ణచౌదరిని ఘనంగా సన్మాని ంచారు. ఈ సందర్భంగా శివకృష్ణ చౌదరి మాట్లాడుతూ పుట్టిన గ్రామానికి మండలానికి సేవ చేయడం మనసుకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. ఎలాంటి రాజకీయ ప్రభావం లేకుండా తన సొంత ఖర్చుతో గర్భవతులు, బాలింతలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం, పేద విద్యార్థులకు విద్యను అందించడం ఎంతో మందికి చైతన్యం కలిగించే అవకాశం వస్తుందన్నారు. శివకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఇంత బాగా అభివృద్ధి చెందడానికి ట్రస్ట్ సభ్యులు ఎంతో ప్రాధాన్యమన్నారు. ఈ సందర్భంగా ఆయన ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



శివకృష్ణచౌదరిని సన్మానిస్తున్న దృశ్యం

## ఘనంగా ఆకుల బాబు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న టిడిపి నాయకులు

నార్పల రూరల్, జూన్ 12 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమం త్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా మండల కేంద్రంలో ఆకుల విజయకుమార్ (ఆకుల బాబు) ఆధ్వర్యంలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఆకుల బాబు ఇంటి వద్ద నుండి ప్రారంభమై ఎంపిడిఓ కార్యాలయం వరకు నిర్వహించారు. ర్యాలీలో బాణసంచా పేల్చు తూ, డిజె నడుమ నృత్యాలు చేస్తూ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. శివకృ ష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బొందలవాడ శివకృష్ణ చౌదరి ర్యాలీలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆకుల బాబు మాట్లాడుతూ నారా చంద్ర బాబు నాయుడు, నారా లోకేష్, జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌లు భారీ మెజార్టీతో గెలుపొందడం పట్ల ముందుగా ఆయన వారికి ప్రత్యేక అభినం దనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రన్నతోనే సాధ్యమన్నారు. పాలనలో, సంక్షేమంలో పేద ప్రజలకు అండగా వుండే ఒకే ఒక్క నాయకుడు ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు అని ఆయన పేర్కొన్నారు. శింగనమల ఎమ్మెల్యేగా బండారు శ్రావణిశ్రీ గెలుపొందడం పట్ల ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## చంద్రబాబాబు సీఎం ప్రమాణ స్వీకారం.. సంబరాలు





కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న దృశ్యాలు

అనంతపురం అర్బన్, జూన్ 12 ప్రభాతవార్త

నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంఇగా రెండవసారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా నగరంలో టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి సాధించడం సాధ్యమన్నారు. రాజధాని అమరావతి అభివృద్ధి, పోలవరం పరుగులు పెడుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో నరేంద్రమోదీ సహాయ సహకారాలతో చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తారని ప్రజలందరి ఆకాంక్షల మేరకు పని చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 20 డివిజన్ టిడిపి యూనిట్ ఇన్‌చార్జ్ టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పిఎమ్. లక్ష్మిప్రసాద్‌తోపాటు నగర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారం సందర్భంగా నగరంలో టిడిపి నేతల సంబరాలు



సంబరాలు చేసుకుటున్న టిడిపి నాయకులు

అనంతపురం అర్బన్, జూన్ 12 ప్రభాతవార్త

నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర ము ఖ్యమంత్రిగా రెండవసారి ప్రమాణ స్వీకారం చేసిన సంద ర్భంగా నగరంలో టిడిపి శ్రేణు లు సంబరాలు చేసుకు న్నారు. ఈ సందర్భంగా విజయశ్రీరెడ్డి మాట్లాడుతూ.. నారా చంద్ర బాబునాయుడు ఆధ్వర ్యంలో రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి సాధించడం సాధ్యమ న్నారు. రాజధాని అమరావతి అభివృద్ధి, పోలవరం పరుగులు పెడుతు దన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో నరేంద్రమోదీ సహాయ సహకారలతో చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. ప్రజలందరి ఆకాంక్షల మేరకు ఎన్డీఏ కూటమి పని చేయడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర తెలుగు మహిళ అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి, 42వ డివిజన్ టిడిపి యూనిట్ ఇన్‌చార్జ్ వి.శ్రీనివాసరెడ్డి తోపాటు నగర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిమ్స్ సవేరాలో అత్యాధునిక న్యూరో ఐసియు ప్రారంభం

అనంతపురం సిటీ, జూన్ 12 ప్రభాతవార్త

నగరంలోని కిమ్స్ సవేరాలో నూతనంగా ఏర్పాటు చేసిన న్యూరో ఐసియు లో బుధవారం ఎస్.ఇ.కిషోర్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, డాక్టర్ అబీబ్, రాజులు ప్రారంబించారు. క్లిష్టమైన న్యూరో సర్జరీలు చేయిం చుకున్న రోగులకు అవసరమైన ఇంటెన్సివ్ న్యూరలాజికల్ పర్యవేక్షణ అత్యున్నతస్థాయి వైద్య సేవలు అందించేందుకు నూతన న్యూరో సర్జరీ ఐసియు ఎంతో దోహదపడుతుందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రధానంగా అడ్వాన్స్డ మానిటరింగ్ సిస్టం ద్వారా రోగుల పరిస్థితిని పరిశీలించి అందుకు అనుగుణంగా వైద్య సేవలు అందించేందుకు ఈ విభాగం ఎంతో దోహదపడుతుందన్నారు. ఇప్పటికే అనేక విభాగాలకు కిమ్స్ సవేరాలో వైద్య సేవలు లభిస్తున్నాయని, న్యూరో సర్జరీ ఐసియు విభాగం కిమ్స్ సవేరాకు అదనపు బలంగా చేకూరుతుందన్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కన్సల్టెంట్ న్యూరో సర్జన్‌లు డాక్టర్ అనిల్, డాక్టర్ మోహనకృష్ణ, కన్సల్టెంట్ క్రిటికల్‌కేర్ వైద్యులు డా.రవిశంకర్, డా.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



న్యూరో ఐసియును ప్రారంభిస్తున్న కిమ్స్ సవేరా వైద్యులు

# రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సవితకు అభినందనలు




రాష్ట్ర మంత్రిని సన్మానిస్తున్న పరిటాల సునీత, శ్రీరామ్, దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం, జూన్ 12 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన, ఆయన మంత్రి వర్గంలో నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పెనుకొండ శాసనసభ్యులు ఎస్.సవితను మాజీ మంత్రి రాప్తాడు శాసన సభ్యులు పరిటాల సునీత,

ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేలు శాలువాతో సత్కరించి, స్వీట్స్ తినిపించి అభినందనలు తెలియజేశారు.

# ఎంపిఆర్ డ్యాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్

## - డ్యాం, కాలువల ఆధునీకరణకు చర్యలు చేపట్టాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్




ఎంపిఆర్ డ్యాంను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 12 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలంలోని ఎంపిఆర్ (మిడ్‌పెన్నార్ రిజర్వాయర్) డ్యాంను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సమగ్రంగా పరిశీలించారు. బుధవారం ఎంపిఆర్ డ్యాంను పరిశీలించి డ్యాంలో నీటి నిల్వ, పూర్తి స్థాయి నీటిమట్టం, ఈ సీజన్‌లో ఎంత నీరు వచ్చే అవకాశం వుంది. కాలువల పరిస్థితి, ఆయకట్టు ఎంత వుంది. గెస్ట్ హౌస్‌ల స్థితిగతులు, తదితర అన్ని రకాల వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపిఆర్ డ్యాం కాలువల ఆధునీ కరణకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. డ్యాం కింద కాలువల పరిశీలనకు అవసరమైన లస్కర్ల కోసం ప్రతిపాదనలు పంపించాలన్నారు. డ్యాం గేట్ల మరమ్మతులు చేయించేలా చూడాలన్నారు. డ్యాం వద్ద టూరిజం అభివృద్ధికి వున్న అవకాశాలను పరిశీలించా లన్నారు. డ్యాం పరిధిలో వున్న రెండు కాలువల కింద 77 వేల ఎకరాల ఆయకట్టు వుండగా ప్రతి సీజన్‌లో పూర్తిస్థాయిలో ఆయకట్టుకు నీరందిస్తున్నారా లేదా అనేది ఆరా తీసి చివరి ఆయకట్టు వరకు నీరు అందించేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంపిఆర్ డ్యాం నుండి గ్రామాలకు తాగునీటి సరఫరా ఇబ్బంది లేకుండా కొనసాగించాలన్నారు. డ్యాం నుండి ఎలాంటి లీకేజీలు జరగకుండా చూడాలన్నారు. ఈ సంవత్సరం డ్యాం కింద నీటి సరఫరా ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎల్‌సి ఎస్ఇ రాజ శేఖర్, ఈఈ వెంకటరమణారెడ్డి, తహశీల్దార్ హనుమాన్‌నాయక్, ఇఆర్‌డి వెంకటలక్ష్మి, సిఐ శ్రీధర్, ఎస్ఐ గౌస్, డిప్యూటి తహశీల్దార్ విజయకుమార్, వ్యవసాయ అధికారి సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఏపిఎస్ఆర్టీసిని అభివృద్ధి పథంలో నడపాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, జూన్ 12 ప్రభాతవార్త

ఏపిఎస్ఆర్టీసిని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అవసర మైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏపిఎస్ఆర్టీసి డిపార్ట్‌మెంటల్ యాక్టివి టీలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం నుండి హైదరాబాద్, బెంగుళూరుకు వోల్వో బస్సులను ఏర్పాటు చేసేలా ప్రతి పాదనలు పంపించాలన్నారు. ఆర్టీసి కండక్టర్లు, డ్రైవర్లకు స్కిల్ డవలప్‌మెంట్ నుండి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిం చాలన్నారు.

రాయితీ పాసులపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, బాలికలకు పాసుల విషయమై తెలియచేసేలా వారు ఈ సౌకర్యాన్ని ఉపయోగించు కునేలా చూడాలన్నారు. ఆర్టీసి యాక్టివిటీల గురించి కలెక్టర్ పూర్తిగా అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఏపిఎస్ఆర్టీసి ఆర్ఎం సుమంత్, డిపిఒ ప్రభాకర్‌రావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఎహసాన్‌బాష, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు సకాలంలో పరిష్కరించాలి

## - గార్లదిన్నె తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 12 ప్రభాతవార్త

తహశీల్దార్ కార్యాలయంలో సమస్యలను సకాలంఒ పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. బుధవారం గార్లదిన్నె మండల కేంద్రంలోని తహశీల్దా ర్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో భూ సమస్యలను తహశీల్దార్, పోలీసులు సమన్వయం చేసుకుంటూ కలిసిక ట్టుగా పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి పూర్తిగా సిబ్బంది వున్నారా ఏవైనా సమస్యలు వున్నాయా అంటూ అడిగి తెలుసు కున్నారు.



తహశీల్దార్ కార్యాలయంలోని రికార్డుల గదిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హనుమాన్ నాయక్, ఇఒ ఆర్‌డి వెంకలక్ష్మి, సిఐ శ్రీధర్, ఎస్ఐ గౌస్, డిప్యూటి తహశీల్దార్ విజయ కుమార్, వ్యవ సాయ అధికారి సోమశేఖర్, ఆర్ఎస్‌డిటి లక్ష్మీకాంతనాయక్, తదితరులు పాల్గొన్నారు.

# తొలగించడం కంటే తప్పుకోవడమే గౌరవమని..!

తాడిపత్రి, జూన్12, ప్రభాతవార్తః రాష్ట్రంలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో నియోజకవర్గంలోని మధ్యాహ్నభోజన ఏజెన్సీలు, చౌకదుకాణాల డీలర్ల మార్పుపై తీవ్ర చర్చ జరుగుతోంది. నామినేటెడ్ పదవులకే కొత్త ప్రభుత్వం ఉద్వాసన పలుకుతుండటంతో తమను కూడా తొలగిస్తారనే ఉద్దేశంతో పలువురు ఏజెన్సీ నిర్వహకులు ఆ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభం అయ్యే మొదటి రోజే చాలా మంది ఏజెన్సీ నిర్వహకులు వంటావార్పుకు మంగళం పాడుతున్నారు. యాడికిలోని ఆదర్శ పాఠశాల, రాయలచెరువులోని ఉన్నత పాఠశాల, పచ్చారుమేకలపల్లి ప్రాథమిక పాఠశాలతో పాటు మరికొన్ని పాఠశాలల్లో గురు వారం వంటావార్పు కనుమరుగవుతోంది. కొత్తవారి నియామకానికి మార్గం సుగమం చేయడానికి అధికారులపై ఒత్తిడి తెచ్చి తమను తొలగిస్తారనే ఆలోచ నతో ప్రస్తుత ఏజెన్సీ నిర్వహకులు స్వచ్ఛ ందంగా తప్పుకుంటున్నారు. నియోజకవర్గంలోని తాడి పత్రి పట్టణంతో పాటు తాడి పత్రి, యాడికి, పెద్దపప్పూరు, పెద్దవడుగూరు మండలా ల్లోని 200కు పైగా పాఠశాల ల్లో ఏజెన్సీల మార్పిడి జరి గే పరిస్థితి ఏర్పడిందని తెలు స్తోంది. డీలర్ల మార్పిడి కూడా అనివార్యం కావడంతో వారు కూడా రాజీ నామాలకు సిద్ధపడుతున్నట్లు వాదనలు వినిపిస్తున్నాయి.



ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

# మంత్రి పయ్యావుల కేశవ్ బయోడేటా

పేరు: పయ్యావుల కేశవ్

తల్లిదండ్రులు: దివంగత పయ్యావుల వెంకటనారాయణ (మాజీ ఎమ్మెల్యే), పయ్యావుల ఓబుళమ్మ

భార్య: పయ్యావుల హేమలత

సంతానం: పయ్యావుల విక్రమసింహ, పయ్యావుల విజయసింహ

పుట్టిన తేదీ: 1965, మే 14 (బళ్లారి)

స్వగ్రామం: పెద్ద కౌకుంట్ల (ఉరవకొండ మండలం)

విద్యార్హతలు మణిపాల్ విశ్వవిద్యాలయంలో ఎంబీఏ

ఎమ్మెల్యేగా ఎప్పుడెప్పుడు గెలుపొందారు: 1994, 2004, 2009, 2019, 2024

పయ్యావుల కేశవ్ విజయ ప్రస్థానం ఇలా..

ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఉరవకొండ అసెంబ్లీ స్థానం నుండి 7 సార్లు పోటీ చేసి 1994, 2004, 2009, 2019, 2024 ఎన్నికల్లో ఐదుసార్లు విజయం సాధించారు. 1994లో రాజకీయ అరంగేట్రం చేసిన తొలి ఎన్నికల్లోనే ఆయన తన సమీప ప్రత్యర్థి, ఇండిపెండెంట్ అభ్యర్థి వై.శివరామిరెడ్డిపై 17,691 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2004లో జరిగిన ఎన్నికల్లో సీపీఐ (ఎంఎల్) పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వై.విశ్వేశ్వరరెడ్డిపై 8,225 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఆ తరువాత 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వై.విశ్వేశ్వరరెడ్డిపై 229 ఓట్ల తేడాతో గెలుపొందారు. 2019 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వై.విశ్వేశ్వరరెడ్డిపై 2,132 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2024 (ప్రస్తుతం) జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డిపై 21,704 ఓట్ల భారీ మెజార్టీతో పయ్యావుల కేశవ్ విజయం సాధించారు. కాగా 1999లో వై.శివరామిరెడ్డి, 2014లో వై.విశ్వేశ్వరరెడ్డి చేతిలో ఓడిపోయారు.

35 ఏళ్ళ తరువాత ఉరవకొండకు దక్కిన మంత్రి పదవి:

35 ఏళ్ళ తరువాత ఉరవకొండ ఎమ్మెల్యేకు మంత్రి పదవి దక్కింది. 1962లో నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి జనరల్ స్థానమైన ఈ నియోజకవర్గంలో హేమా హేమీలు ఎమ్మెల్యేలుగా గెలుపొందగా ముగ్గురికి మాత్రమే అమాత్య యోగం వరించింది. అనంతపురం జిల్లాకు చెందిన భారత రాష్ట్రపతి వరకు అత్యున్నత పదవి అలంకరించిన నీలం సంజీవరెడ్డి తరువాత జిల్లా నుండి మంత్రి పదవి పొందిన రెండో వ్యక్తి కూడా నాడు ఉరవకొండ ఎమ్మెల్యేగా ఉన్న గుర్రం చిన్న వెంకన్న కావడం విశేషంగా చెప్పాలి. 1962లో జరిగిన ఎన్నికల్లో ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి ఇండిపెండెంట్ అభ్యర్థి దరూరు పుల్లయ్యపై విజయం సాధించగా 1967లో కాంగ్రెస్ పార్టీ టికెట్టుపై పోటీచేసి వరుసగా రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

ఈక్రమంలోనే ఆయన 1969 నుండి 1971 వరకు ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో రాష్ట్ర లఘు పరిశ్రమలశాఖా మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఆ తరువాత 1978లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ (ఐ) అభ్యర్థిగా పోటీచేసిన రాయల వేమన్న తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి పయ్యావుల వెంకటనారాయణపై గెలుపొంది 1982 నుండి 1983 వరకు దాదాపు 8 నెలలపాటు మున్సిపల్ శాఖా మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 1985లో టీడీపీ తరుపున పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి వశికేరి గోపీనాథ్ గెలుపొందిన గుర్రం నారాయణప్ప 1987 నుండి 89 వరకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖామంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. కాగా ఉమ్మడి ఉరవకొండ నియోజకవర్గానికి తొలి ఎమ్మెల్యే సందా నారాయణప్ప రాజ్యసభ సభ్యుడిగానూ ఖాదీ బోర్డు ఛైర్మెన్‌గా, రెండు సార్లు 1952, 1957లో జనరల్ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఈయన నీలం సంజీవరెడ్డికు అత్యంత సన్నిహితుడు కావడం విశేషం. ఈ ముగ్గురు తప్ప ఇప్పటి వరకు మరే ఇతర ఎమ్మెల్యేకు అమాత్య యోగం మాత్రం దక్కలేదు. ఉరవకొండ నియోజవర్గం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ 7 సార్లు, కాంగ్రెస్ పార్టీ 4 సార్లు, స్వతంత్రులు రెండు సార్లు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒకసారి గెలవడం విశేషం. సార్వత్రిక ఎన్నికలు-2024లో ఉరవకొండ అసెంబ్లీ స్థానం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా (ఎన్డీఏ కూటమి) పోటీ చేసి సెంటిమెంటును తిరగరాసి 21,704 ఓట్ల భారీ మెజార్టీతో అఖండ విజయం సాధించిన పయ్యావుల కేశవ్‌కు మంత్రి పదవి వరించింది. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఆయన ప్రజా పద్దుల కమిటీ ఛైర్మెన్‌గా ప్రభుత్వ ఆర్థిక లావాదేవీలు, ఖర్చుల్లో అక్రమాలను వెలికితీసి ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేయగలిగారు. అంతే కాకుండా ప్రభుత్వ విధానాలను ఎండగట్టి ప్రతిపక్ష పాత్రను సమర్థవంతంగా నిర్వహించడంలో సఫలీకృతం అయ్యారు.

# చంద్రబాబు మంత్రి వర్గంలో శ్రీ సత్యసాయి జిల్లాకు అగ్రతాంబూలం

**( మొదటి పేజీ తరువాయి )** సత్యకుమార్ పేరును కేంద్ర మంత్రి అమిత్‌షా తెలియజేయడంతో మంత్రి వర్గంకూర్పులో సత్యకుమార్‌పేరు వచ్చేసింది. ఈ నేపథ్యంలో మంత్రిగా సత్యకుమార్ కూడా ప్రమాణ స్వీకారం చేశారు. కడప జిల్లా పొద్దుటూరు ప్రాంత నివాసి అయిన సత్యకుమార్ బిజెపిలో అంచెలంచెలుగా ఎదిగి బిజెపి జాతీయ కార్యదర్శిగా పని చేస్తూ వచ్చారు. అనేక భాషలపై పట్టు కూడా ఉండటంతో వివిధ రాష్ట్రాలకు బిజెపి తరుపున ఇన్‌చార్జ్‌గా కూడా పని చేశారు. మాజీ దేశ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు వివిధ హోదాల్లో ఉన్నప్పుడు ఆయనకు వ్యక్తిగత సహాయకునిగా ఎన్నో ఏళ్లు పని చేసి గుర్తింపు తెచ్చుకున్నారు. వెంకయ్యనాయుడు మరదలి కూతుర్ని వివాహం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో బిజెపి జాతీయ కార్యదర్శి ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్‌కు మంత్రి పదవి రావడంతో అనంతపురం, ధర్మవరంలో బిజెపి కార్యకర్తలు బాణా సంచాలు పేల్చి సంబరాలు చేసుకున్నారు.

**ఫలించిన పయ్యావుల కేశవ్ కృషి :** అనంతపురం జిల్లా ఉరవకొండ నుంచి టిడిపి తరుపున ఎమ్మెల్యే ఎన్నికైన టీడీపీ సీనియర్ నేత పయ్యావుల కేశవ్‌కు రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు దక్కుతుందని అందరూ ఊహించినట్లుగానే అవకాశం దక్కింది. పయ్యావుల కేశవ్ కూడా టిడిపి అభిమానుల ఆనందోత్సవాల మధ్య మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఉరవకొండ నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యత, సెంటిమెంట్ ఉంది ఉరవకొండలో ఎమ్మెల్యేగా ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే అక్కడ ఓడిపోయిన అభ్యర్థి ఏ పార్టీ వారు అయి ఉంటారో ఆ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది. గతంలో పయ్యావుల కేశవ్ పలు సందర్భాల్లో టిడిపి తరుపున గెలిచినా రాష్ట్రంలో వేరే పార్టీ అధికారంలోకి వచ్చేది ఈ నేపథ్యంలో ఉరవకొండలో ఎవరు గెలుస్తారో, ఎవరు ఓడిపోతారో అని రాష్ట్రంలో చర్చనీయాంశంగా ఉండేది. 2024 ఎన్నికల్లో పయ్యావుల కేశవ్ ఉరవకొండ నుంచి టిడిపి తరుపున గెలుపొందడంతోపాటు రాష్ట్రంలో మెజార్టీ స్థానాలు చేజిక్కించుకుని టిడిపి,జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి రావడం విశేషం. ఎన్నో ఏళ్లుగా మంత్రి పదవి దక్కక నిరాశ నిస్పృహతో ఉన్న పయ్యావుల కేశవ్‌కు రాష్ట్ర కేబినెట్‌లో చోటు దక్కడం, ఉరవకొండ టిడిపి వర్గీయుల్లో ఆనందోత్సవాలు వ్యక్తం అవుతున్నాయి. 1994, 2004, 2009, 2019, 2024లో ఉరవకొంద స్థానం నుంచి టిడిపి తరుపున పయ్యావుల కేశవ్ గెలుపొందారు. 2019లో పిఏసి చైర్మన్‌గా వ్యవహరించారు. గత కాంగ్రెస్ పాలనలోనూ, వైసీపీ పాలనలోనూ టిడిపి తరుపున ఎన్నో నిరసన కార్యక్రమాలు చేసిన ఘనత పయ్యావుల కేశవ్‌కు ఉంది. కేశవ్ పడిన కష్టానికి ఫలితంగా మంత్రి వర్గంలో చోటు దక్కిందని టిడిపి వర్గీయులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**నెరవేరని నేతల ఆశలు :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేబినెట్‌లో తమకు చోటు దక్కుతుందని ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి మాజీ మంత్రి పరిటాల సునీత, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, కదిరి ఎమ్మెల్యే వెంకట ప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి లాంటి వారు సీనియార్టీ పరంగా సామాజిక సమీకరణలో భాగంగా మంత్రి వర్గంలో చోటు దక్కుతుందని ఆశిస్తూ వచ్చారు. అయితే టిడిపి అధిష్టాన వర్గం వివిధ కోణాల్లో పరిశీలించి టిడిపి తరుపున పయ్యావుల కేశవ్(ఉరవకొండ) సవితమ్మ(పెనుకొండ)లకు అవకాశం కల్పించగా బిజెపి అధిష్టాన వర్గం సత్యకుమార్ (ధర్మవరం) పేరును ప్రతిపాదించాయి. దీంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ముగ్గురికి మంత్రి పదవులు దక్కినట్లైంది. ఇదే విధంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో ముగ్గురికి మంత్రి పదవులు దక్కడం విశేషంగా చెప్పవచ్చు.

# అనంతలో ఆ ముగ్గురినీ వరించిన అదృష్టం

## - ఆ ముగ్గురు మంత్రులు వీరే.. - పయ్యావుల కేశవ్ :

**( మొదటి పేజీ తరువాయి )** ఉరవకొండ నియోజకవర్గం, 1965 మే 14 జననం, చదువు ఎంబిఏ, భార్య పయ్యావుల హేమలత, కుమారులు విక్రమసింహ, విజయసింహ, తల్లిదండ్రులు : పయ్యావుల వెంకటనారాయణప్ప (రాయదుర్గం మాజీ శాసనసభ్యులు), ఓబులమ్మ, దివంగత నేత నందమూరి తారక రామారావు పిలుపు మేరకు రాజకీయాల్లోకి 1994లో రాజకీయాల్లోకి వచ్చారు. 1994, 2004, 2009, 2019, 2024లో ఎమ్మెల్యేగా గెలిచిన కేశవ్. 2015లో స్థానిక సంస్థల కోటలో ఎమ్మెల్సీగా ఎన్నికైన పయ్యావుల కేశవ్, శాసన మండలిలో చీఫ్ విప్‌గా ఎంపిక, 2019లో పిఏసి చైర్మన్‌గా పని చేశారు. ఇప్పుడు చంద్రబాబు మంత్రివర్గంలో క్యాబినెట్‌లో మంత్రి గా అవకాశం రావడంతో జిల్లా రాజకీయాల్లో కీలకంగా పనిచేసే అవకాశం ఉంది.





మంత్రి పయ్యావుల కేశవ్ - మంత్రి సవితమ్మ - మంత్రి సత్యకుమార్

**- ఎస్.సవిత :**

.పెనుకొండ నియోజకవర్గం, 1977 జనవరి 15న జననం, చదువు డిగ్రీ, భర్త వెంకటేశ్వరరావు, కుమారుడు జగదీష్‌సాయి, తల్లిదండ్రులు ఎస్.రామచంద్రారెడ్డి (మాజీ శాసనసభ్యులు మాజీ ఎంపి) ఎన్టీఆర్ మంత్రివర్గంలో 14 శాఖలకు మంత్రిగా పని చేసిన రికార్డు సృష్టించారు. తల్లి గాయత్రిదేవి. 2009లో ప్రజారాజ్యం పార్టీలో చురుకుగా పని చేసి పెనుకొండ నియోజకవర్గంకి టికెట్ ఆశించారు. అప్పటి రాజకీయ పరిణామాల దృష్ట్యా సవితకు టికెట్ దక్కలేదు. అనంతరం తెలుగుదేశం పార్టీలో చేరి క్రియాశీలక రాజకీయాల్లోకి చురుగ్గా పాల్గొన్నారు. 2018లో రాష్ట్ర కురువ కార్పోరేషన్ చైర్మన్గత విధులు నిర్వహించారు. ఇప్పుడు చంద్రబాబు మంత్రి వర్గంలో క్యాబినెట్ మంత్రిగా అవకాశం రావడతో జిల్లా రాజకీయాల్లో కీలకంగా పనిచేసే అవకాశం ఉంది.

**- సత్యకుమార్.. :**

ధర్మవరం నియోజకవర్గం, స్వస్థలం పొద్దుటూరు, చదువు పొలిటికల్ సైన్స్‌లో మాస్టర్ డిగ్రీ, విద్యార్థి దశలోనే ఎబివిపిలో చేరి విద్యార్థి సంఘ నేతగా ఎన్నికల ఆ తర్వాత బిజెపిలో చురుగ్గా పని చేసి మాజీ దేశ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వద్ద వ్యక్తిగత సహాయకునిగా వివిధ హోదాల్లో పని చేశారు. వెంకయ్యనాయుడు దేశ ఉప రాష్ట్రపతి అయ్యాక బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా పని చేస్తూ పార్టీ తరపున వివిధ రాష్ట్రాలకు ఇన్‌చార్జ్‌గా పనిచేస్తూ వచ్చారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో హిందూపురం లోక్ సభ టికెట్ గట్టిగా ప్రయత్నించారు. ధర్మవరం నియోజకవర్గస్థానానికి టిడిపి తరపున పరిటాల శ్రీరామ్, బిజెపి తరపున గోనుగుంట్ల సూర్యనారాయణ నువ్వానేనా పోటీ పడిన నేపథ్యంలో సత్యకుమార్‌కు బిజెపి టికెట్ ఇచ్చి అందర్నీ షాక్‌కు గురి చేశారు. ఎన్నికల్లో టిడిపి కూటమి సునామీలో వైసీపీ అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని సత్యకుమార్ ఓడించి ఎమ్మెల్యే అయ్యారు. బిజెపి కేంద్ర ముఖ్యులు అన్నదండలతో బిజెపి తరుపున గెలిచిన 8 మంది ఎమ్మెల్యేలలో సుజనా చౌదరి, విష్ణుకుమార్, రాజు, కామినేని, ఆదినారాయణరెడ్డి లాంటి హేమాహేమీలను కాదని సత్యకుమార్‌కు అవకాశం వచ్చింది. దేశ మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆశీస్సులు వెంకయ్య, కేంద్ర మంత్రి అమిత్‌షా ఆశీస్సులు ఉండడం వల్లే సత్యకుమార్ యాదవ్‌కు మంత్రి పదవి లభించిందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

# అలరించిన జార్ఖండ్‌కు భక్తుల నృత్య ప్రదర్శన



కథక్ నృత్యం చేస్తున్న విద్యార్థులు

పుట్టపర్తి రూరల్ జూన్ 11 ప్రభాతవార్త

ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్ర మైన పుట్టపర్తి ప్రశాంతి నిల యానికి హర్యానా మరియు చండీగడ్‌కు చెందిన సాయి భక్తులు పవిత్రపర్తి యాత్రగా పుట్టపర్తికి విచ్చేశారు.ఈ సందర్భంగా ఉదయం ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ సభామండలంలో వేదపఠనం,సంగీత గీతాలను అలపించారు.తిరిగి సాయంత్రం చండీగడ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహేశ్ ధీర్ మాట్లాడుతూ 1972 లో బాబా వారు కురుక్షేత్ర ను సందర్శించిన విషయాన్ని గుర్తు చేశారు.సేవా సంస్థల ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను భక్తులనుద్దేశించి ప్రసంగించారు.ముఖ్యంగా పారుకా రథయాత్ర 3000 కి.మీ లకు పైగా విస్తరించడాన్ని కొనియాడారు. అనంతరం నటరాజ్ సంగీత నృత్య విద్యాలయ (సుందర్‌పూర్,కురుక్షేత్ర) విద్యార్థులు అద్భుతమైన నృత్యాన్ని ప్రదర్శించారు. ఈ నృత్యం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది.అనంతరం విద్యార్థులకు ట్రస్ట్ వర్గాలు విద్యార్థులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు.సాయి భజనలతో బుధవారం కార్యక్రమాలు ముగిశాయి.

# చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారానికి హాజరైన అనంత టిడిపి నాయకులు



ప్రమాణ స్వీకారంలో అనంత టిడిపి నాయకులు

అనంతపురం అర్బన్, జూన్ 12 ప్రభాతవార్త

నవ్యాంధ్ర ప్రదేశ్ రెండవ సారి ముఖ్యమంత్రిగా నారా చంద్ర బాబు నాయుడు ప్రమాణ స్వీకా రం చేస్తున్న సందర్భంగా అనంతపురం నగరం నుంచి మంగళ వారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు రైలు, బస్సులు కార్లలో తరలి వెళ్లారు. నారా చంద్ర బాబునాయుడు ముఖ్యమంత్రిగా బుధశారం విజయవాడ దగ్గర గన్నవరం సమీపంలోని కేసరపల్లిలో ఉదయం 11:30 గంటలకు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణస్వీకారం కార్యక్రమానికి అనంతపురం జిల్లా మాజీ మేయర్ స్వరూప, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, నాయకులు గాండ్ల విశాలాక్షి, గోనుగుంట్ల అమర్, సాయినాథ్, బాబు తదితర టిడిపి జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.